అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
శనివారం 29, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :44 | పేజీలు :05

# 17 మంది నక్సల్ హతం!

- ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్
- మృతుల్లో అగ్రనేత జగదీష్ !
- ఆయనపై రూ. 25 లక్షల రివార్డు..
- సుక్మా జిల్లాలో భద్రతా దళాలు, నక్సలైట్లకు మధ్య ఎదురు కాల్పులు
- ఎన్‌కౌంటర్‌పై స్పందించిన అమిత్ షా

03

# రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి

- నాగర్ కర్నూల్ జిల్లాలో ఇన్నోవా, ఆర్టీసీ బస్సు ఢీ..
- సుధాకర్ పాతరేతోపాటు మరో ఇద్దరు స్పాట్ డెడ్

03

ఉగాది కానుకగా రేపు ప్రారంభించనున్న ప్రభుత్వం



## సన్నబియ్యం పంపిణీకి
# సర్వం సిద్ధం..

- హుజూర్‌నగర్ నుంచి కొత్త పథకానికి సీఎం రేవంత్ శ్రీకారం
- వచ్చే నెల 1 నుంచి లబ్దిదారులకు పంపిణీ..
- ఇప్పటికే రేషన్ దుకాణాలకు చేరిన స్టాకు

02



- మాధవరెడ్డి అభిమానుల ధీమా..
- ముందస్తుగా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు రెడీ..
- ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు..
- నర్సంపేట కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

# దొంతి మంత్రి!

కేబినెట్ విస్తరణలో బెర్త్ ఖాయం..!

04







అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# సన్నబియ్యం పంపిణీకి సర్వం సిద్ధం..

- ఉగాది కానుకగా రేపు ప్రారంభించనున్న ప్రభుత్వం
- హుజూర్‌నగర్ నుంచి కొత్త పథకానికి సీఎం రేవంత్ శ్రీకారం
- వచ్చే నెల 1 నుంచి లబ్ధిదారులకు పంపిణీ..
- ఇప్పటికే రేషన్ దుకాణాలకు చేరిన స్టాకు
- హనుమకొండ జిల్లాలో తెల్ల కార్డుదారులు 2, 28, 373..
- వరంగల్ జిల్లాల్లో మొత్తం కార్డులు 2, 66, 674
- సర్కార్ నిర్ణయంపై సర్వత్ర హర్షాతిరేకాలు



అక్షరదర్బర్, ప్రత్యేక ప్రతినిధి: ఉగాది కానుకగా నిరుపేదలకు సన్నబియ్యం అందించేందుకు సర్కార్ సిద్ధమైంది. ఆదివారం హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 15 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరనుంది. రేషన్‌కార్డులు ఎక్కడ ఉన్నా.. లబ్ధిదారులు తమకు ఇష్టం వచ్చిన చోట బియ్యం తీసుకునే వెసులుబాటు కల్పించారు. ఇప్పటికే రేషన్‌షాపులకు స్టాక్ చేరగా.. కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున నెలవారీ కోటా పంపిణీ చేయనున్నారు. హన్మకొండ జిల్లాలో 4262.749 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం, వరంగల్ జిల్లాలో 4977.333 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. తెల్లకార్డుదారులకు ప్రభుత్వం అందించే సన్నబియ్యం ప్రస్తుతానికి పాతకార్డుదారులకే అందనున్నాయి. కాగా, దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో విప్లవాత్మకంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.

## సన్న బియ్యం కొనుగోలు తలకు మించిన భారమే..

సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో వచ్చే నెల నుంచి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయనుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం ఇస్తుండగా వాటిని తినేందుకు అనేక మంది ఆసక్తి చూపడంలేదు. అనేక కుటుంబాలు దొడ్డు రకం బియ్యం తినకుండా మార్కెట్లో సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నారు. వీటికి క్వింటాల్‌కు రూ. 5 వేల నుంచి రూ. 6,500 వరకు ధర పలుకుతోంది. ఇంత ధరపెట్టినా పేదలు సన్న బియ్యం కొనుగోలు చేయాలంటే తలకు మించిన భారమే అవుతోంది. ఈ నేపథ్యంలోనే సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయడంతో పేద, మధ్యతరగతి వర్గాల్లో ఆర్థిక భారం తగ్గనుంది. సర్కార్ నిర్ణయంపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి,

## హన్మకొండ, వరంగల్ జిల్లాలో కార్డుదారులు..

హనుమకొండ జిల్లాలో 2, 28, 373 తెల్ల కార్డుదారులు ఉన్నారు. 414 రేషన్ షాపులో ఉన్నాయి. తెల్ల కార్డుల డిమాండ్ మేరకు 4262.749 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కావాల్సి ఉంది. వరంగల్ జిల్లావ్యాప్తంగా 59 రేషన్ దుకాణాలు ఉండగా మొత్తం కార్డులు 2, 66, 674 ఉన్నాయి. ఇందులో ఆహార భద్రత కార్డులు 2, 53,064, అంత్యోదయ కార్డులు 13, 603, అన్నపూర్ణ కార్డులు ఏడు ఉన్నాయి. వీటి ద్వారా మొత్తం 7, 87, 823 మంది లబ్ధి పొందుతున్నారు. ప్రతి నెల 4977.333 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉంది.



# ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో కొర్ర సారయ్య హాజరయ్యారు. హెచ్‌ఎం రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తెలంగాణ జాగృతి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం కల్చరల్, ఫోక్, సినిమా సాంగ్స్ తో కార్యక్రమాన్ని రసవత్తరంగా కొనసాగించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహేశ్వరి, కొన్కటి. గణేష్ (స్థల దాత), మేర్లు, శ్రీనివాస్, సున్నపు.కొమ్మాలు, కట్ల, సుధాకర్, భూక్య, వీరన్న, జమాండ్ల, చంద్రమౌళి, తాళ్ళ పెల్లి, అశోక్, బోరగాని కృష్ణ, బొడిగే వినయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మంగ్య, శ్రీనివాస్, డీ. రవీందర్, హార్జ్య, కిరణ్, ఏ. రవీందర్, కల్పనాదేవి, నాజ్ ఫాతిమీ, డానియల్ పాల్, సుధాకర్, ప్రతాప్, రఘుపతి, ప్రభాకర్, వెంకటయ్య, ఆండాళు, అరుణ, చందన, శ్రీలత, శ్రీనివాస్, లెనిన్ పాల్గొన్నారు.

# జూకల్లు వాసికి గోల్డెన్ ఐకాన్ అవార్డు



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన కవి, రచయిత మ్యాదరి సునీల్ కు జాతీయ గోల్డెన్ ఐకాన్ అవార్డు దక్కింది. ఈ అవార్డును శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో సినీ ప్రముఖుల చేతుల మీదుగా సునీల్ అందుకున్నారు. ఇప్పటి వరకు సునీల్ ఎన్నో పాటలు రాశాడు. సునీల్ ప్రజలకు మంచి సాహిత్యం అందజేస్తున్న సందర్భంగా ఆయన రాసిన పాటలు మోటివెట్ గా ఉండడం వల్ల ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని డైరెక్టర్ శిరీష రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తనను అవార్డుకు ఎంపిక చేసిన మెగా ఫౌండేషన్ డైరెక్టర్ శిరీష రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సునీల్ కు అవార్డు రావడం పట్ల జూకల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

## మోకాళ్లతో కొమ్మాల ఆలయ మెట్లు ఎక్కిన కాంగ్రెస్ యువజన నాయకులు




అక్షర దర్బార్, దుగ్గొండి : నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కాలని దుగ్గొండి మండల యువజన కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మెట్లు మోకాళ్లతో ఎక్కి దర్శనం చేసుకున్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేవశారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ ,నర్సంపేట సాంస్కృతిక అధ్యక్షులు గుండెకారి సునీల్ మరియు నాచినపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు ఇజ్జగిరి నరేష్,మహ్మదాపురం గ్రామ యూత్ అధ్యక్షులు ఆడెపు అనిల్,మండల యూత్ నాయకులు బండారి ప్రకాష్ గారు,కూరతోట సురేష్ గారు,మునుకుంట్ల నాగరాజు,భూక్య గోపి,దండు రాజేందర్,మ్యాక అశోక్,గంగారపు శ్రీకాంత్,కొమాకుల రఘుపతి,బూర్గుల రాజబాబు,ఇజ్జగిరి యశ్వంత్ గార్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను రద్దు చేయాలి

## నాయిబ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య నాయి



అక్షర దర్బార్ మల్హర్ : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న కార్పోరేట్ సెలూన్ వెంటనే రద్దు చేయాలనీ తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయి డిమాండ్ చేశారు. శనివారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నాయి బ్రాహ్మణ కులవృత్తిపై కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని తమ కులవృత్తి మానవ జీవితంలోమనిషి పుట్టిన రోజు నుండీ మొదలుపెడితే మరణించిన తర్వాత కూడా కార్యక్రమాలు చేసేది తామేనన్నారు. మంజూరు నగర్ లో కార్పొరేట్ సెలూన్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

## దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినే నాగరాజు



అక్షర దర్బార్,దుగ్గొండి : నిరుపేదలకు వరం సీఎంఆర్ ఎఫ్ అని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినే నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని శివాజినగర్ గ్రామంలో బుస్సారి సింధూజా తండ్రి బుస్సారి రత్నాకర్ కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో శివాజినగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుస్సారి రామారావు కార్యదర్శి బుస్సారి మనోహర్ శివాజినగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బోరగని తిరుమల రావు ,గుండెకారి రామారావు, రాజేశ్వరరావు, శ్రీనివాస్, చందర్ రావు, పెరువల రవి,రక్తమాని శ్రీనివాస్, రాజు, మోర్తాల కరుణాకర్, దోకిలే మనిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న జాబ్ మేళా



అక్షర దర్బార్, శాయంపేట : ఏప్రిల్ 4న పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్ లో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శాయంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత తప్పకుండా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని కోరారు. జాబ్ మేళా ఒక్క రోజు మాత్రమే ఉంటుందని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పెద్దవంగర మండలంలోని పోచారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు శంకుస్థాపన చేశారు.



## కేటీఆర్ సేన మండల అధ్యక్షుడిగా తిరపతి

అక్షర దర్బార్ చిట్యాల : కేటీఆర్ సేనా చిట్యాల మండల అధ్యక్షుడిగా మురహరి తిరుపతి (ట్రిమ్స్) ను నియమించినట్టు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావులు ప్రకటించారు. ఈ మేరకు నియమకపత్రాన్ని చిట్యాల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ శనివారం మురహరి తిరుపతికి అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మాజీ జడ్పీటిసి గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, దూదిపాల తిరుపతి రెడ్డి, ఆరె పల్లి సమ్మయ్య, యూత్ నాయకులు గుండు నగేష్ తదితరులు. పాల్గొన్నారు.

## సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఎస్కేఎన్జీఓ చైర్మన్ సర్వ శరత్ కుమార్

అక్షర దర్బార్, చిట్యాల : ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల కార్డులున్న పేదలకు అందించే సన్నబియాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎస్కేఎన్జీఓ చైర్మన్ సర్వ శరత్ కుమార్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నో ఏళ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

# 17 మంది నక్సల్స్ హతం!

- ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్
- మృతుల్లో అగ్రనేత జగదీష్ !
- ఆయనపై రూ. 25 లక్షల రివార్డు..
- సుక్మా జిల్లాలో భద్రతా దళాలు, నక్సలైట్లకు మధ్య ఎదురు కాల్పులు
- ఎన్‌కౌంటర్‌పై స్పందించిన అమిత్ షా
- ఆయుధాలు మార్పును తీసుకురాలేవని వ్యాఖ్య
- మూడు నెలల్లో 132 మంది నక్సల్స్ హతం



అక్షరదర్బార్, ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో 11మంది మహిళలు ఉన్నారు. మృతుల్లో కీలక నేత జగదీష్ అలియాస్ భద్ర ఉన్నారని, ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డట్లు చెప్పారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అంతకుముందు, సుక్మాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా సంస్థలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్ మాధ్యమంలో పోస్ట్ చేశారు. ఆయుధాలు మార్పును తీసుకురాలేవని, కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని హితవు పలికారు. అనంతరం మరో నక్సలైట్ కూడా మృతిచెందినట్లు అధికారులు అప్డేట్ ఇచ్చారు.

### వరుస ఎదరుదెబ్బలు..

స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. శనివారం ఉదయం కూడా సెర్చ్ ఆపరేషన్ కొసాగుతుండగా కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఈ క్రమంలోనే ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 17 మందిని హతమార్చారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ (డీఆర్జీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కాగా, మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో మూడు నెలల్లోనే 132 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈనెల 20న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 30 మంది నక్సలైట్లను హతమార్చాయి. బీజాపూర్ ఎన్‌కౌంటర్లో 26 మృతదేహాలు లభించగా, కాంకేర్‌లో నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# పరకాలను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా

- స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దానని పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని సుందరీకరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు. ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతీ&యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థానిక నిరుద్యోగ యువత ఉపాధించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా , ప్లేస్మెంట్స్ మరియు ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ నవీన్ రెడ్డి, హనుమకొండ ఇండస్ట్రీస్ జిఎం నవీన్, ఆర్డీఓ డా. నారాయణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి

- నాగర్ కర్నూల్ జిల్లాలో ఇన్నోవా, ఆర్టీసీ బస్సు ఢీ..

అక్షరదర్బార్, నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా అమ్రబాద్ మండలంలోని పగవరపల్లి–దోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పాతరే మరో వ్యక్తితో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాతరే తోడల్లుడు భగవత్ ఖోడాకేగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పాతరే మహారాష్ట్ర పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈయన 2011 బ్యాచ్‌కు చెందిన మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి.

# ఉత్తర్వులు నిలిపివేయాలి

- లేకపోతే జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం..
- కాజీపేట నుంచి లోకో పైలెట్ల తరలింపు అక్రమం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- డివిజన్ ఏర్పాటుకు బీజేపీ నేతలు ముందుకు రావాలంటూ విజ్ఞప్తి



అక్షరదర్బార్, కాజీపేట: కాజీపేట రైల్వే క్రూ కంట్రోల్ నుండి అసిస్టెంట్ లోకో పైలెట్స్ , లోకో పైలెట్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు రైల్వే అధికారులు ఆర్డర్ విడుదల చేయటాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాజీపేట రైల్వే సంగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాజీపేటను రైల్వే డివిజన్ కేంద్రం చేయాలని కాంగ్రెస్ మొదటి నుండి కృషి చేస్తుందని, స్థానిక వరంగల్ ఎంపీ కడియం కావ్య నేతృత్వంలో రైల్వే మంత్రిత్వ శాఖకు, సికింద్రాబాద్ రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈక్రమంలోనే కొందరు అధికారులు కుట్రతో కాజీపేట రైల్వే డివిజన్ స్థాయిని తగ్గించడానికి జంక్షన్ నుండి పలు విభాగాలను తరలిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. అందులో భాగమే నిన్న 185 మంది రైల్వే అసిస్టెంట్ డ్రైవర్లను తరలిస్తున్నట్లు ఆర్డర్ విడుదల చేయడమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

### కక్షసాధింపు చర్యలు ..

కొందరు అధికారులు కక్షసాధింపు చర్యలు చేస్తూ రైల్వే గార్డులను గతంలో 17 మందిని ఇటీవల ఇక్కడి నుంచి పంపించారని నిన్న 185 మంది అసిస్టెంట్ డ్రైవర్లను పంపిస్తున్నట్లు ఆర్డర్ విడుదల చేశారని వెంటనే ఈ చర్యలు నిలిపివేయాలని లేదంటే స్థానిక అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, రైల్వే ట్రేడ్ యూనియన్ నాయకులతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామని.. రైల్వే పరంగా కాజీపేట డివిజన్ తేవడానికి కలిసి ముందుకు రావాలని కోరారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ద్వారా సహాయ సహకారాలు అందించి కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ చేసేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## ఉత్తమ ఉద్యోగిగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయప్రద

అక్షర దర్బార్, చిట్యాల : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల సందర్భంగా శనివారం జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో లో మహిళా శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యుఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద తో పాటు ఉత్తమ సేవ లందించిన అంగన్వాడి టీచర్స్ ఆయాలను శాలువాలు మెమొంటోలతో సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు సమక్షంలో అడిషనల్ కలెక్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. అందులో భాగంగా చిట్యాల మండలంలో కొత్తపేట అంగన్వాడీ టీచర్ ఉమాదేవిని తిరుమలాపూర్ అంగన్వాడి సెంటర్ ఆయా ఓదెమ్మను మండల్ సూపర్వైజర్ జయప్రదను జిల్లా అధికారులందరూ కలిసి సన్మానించారు. కార్యక్రమానికి ముందు శాసనసభ్యులు గంట సత్యనారా యణ రావును కోలాటం పాట ద్వారా స్వాగతం తెలుపుతూ చిట్యాల మండల టీచర్స్ 20 మంది కోలాటం చేయడం జరిగింది ఈ ఆటల పోటీలలో గెలుపొందిన చిట్యాల మండ లానికి చెందిన నలుగురు టీచర్స్ సాధన విజయ తిరుమల సుజాత బహుమతులు గెలుచుకున్నారు.

## ఐజేయూ ఔదార్యం

- జర్నలిస్టు అంత్యక్రియలకు రూ. 6వేల సాయం
- యాకూబ్ జానీ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరిన జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : అనేక సంవత్సరాలపాటు జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగి, ఇటీవల వివిధ కారణాలతో వృత్తికి దూరంగా ఉంటున్న జర్నలిస్ట్ యాకూబ్ జానీ కుటుం బానికి అండగా నిలిచారు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్. అంతిమ సంస్కారాల కోసం తమవంతు సహాయంగా రూ.6 వేలు అందజేసి ఔదార్యం చాటుకుంది గార్ల మండలశాఖ. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో గతంలో ఓ పత్రికలో జర్నలిస్ట్ గా పనిచేసిన యాకూబ్ జాని మృతిచెం దగా శనివారం గార్లలో ఆయన మృతదేహం వద్ద యూనియన్ బాధ్యులు, స్థానిక జర్నలిస్టులతో కలిసి శ్రీనివాస్ నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న జాని కుటుంబానికి అత్యవ సర సహాయంగా రూ.6వేల నగదును అందజేశారు. జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబ పరిస్థితిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకవెళ్తామని, ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయం అందేలా చూస్తామని ఈసందర్భంగా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రూపన్ శంకర్, కోశాధి కారి శ్రీకాంత్, యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.



# దొంతి మంత్రి !



- కేబినెట్ విస్తరణలో బెర్త్ ఖాయం..!
- మాధవరెడ్డి అభిమానుల ధీమా..
- ముందస్తుగా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు రెడీ..
- ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు..
- నర్సంపేట కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

అక్షరదర్బార్, నర్సంపేట : తెలంగాణ మంత్రివర్గ విస్తర ణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది లేదా వచ్చే నెల మొదటివారంలోనే కేబినెట్ విస్తరణ ఉంటుందని సమా చారం. ఈక్రమంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కేబినెట్‌లో బెర్త్ ఖాయమనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే ఢిల్లీకి వెళ్లిన దొంతి మాధవరెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పిం చాలని అగ్రనేతలకు విన్నవించారు. ఈనేపథ్యంలోనే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఖాయమని నర్సంపేట నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు. అంతేగాక.. కాంగ్రెస్ శ్రేణులు సంబురాలకు సిద్ధమవుతున్నారు. కాబోయే మంత్రి దొంతికి ఘనంగా స్వాగతం పలికేం దుకు హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

### కాంగ్రెస్ ను వీడలేదు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా దొంతి మాధవరెడ్డికి రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, లేకున్నా ఆయన మాత్రం ఎన్నడూ హస్తంపార్టీని వీడలేదు. ప్రతికూ ల పరిస్థితుల్లోనూ నర్సంపేట నియోజకవర్గంలో తనపట్టు నిలుపుకున్నారు. 2014 ఎన్నికల్లో మాధవరెడ్డిని కాదని ఇతరులకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించి సంచలనం సృష్టించా రు. తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు తప్ప అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్‌లోకి వెళ్లలేదు. 2018 ఎన్నికల్లో ఓడినప్పటికీ పార్టీని ముందుకు నడిపి తన హవా కొనసా గించారు. ఎన్ని ప్రలోభాలు, ఒత్తిళ్లకు గురిచేసినా కాంగ్రెస్‌ను వీడలేదు. ఈక్రమంలోనే 2023 ఎన్నికల్లో తిరిగి రెండోసారి నర్సంపేట నుంచి గెలుపొందిన మాధవ రెడ్డికి తొలిసారి మంత్రివర్గంలోనే చోటు దక్కుతుందని ఆయన అనుచరులు భావించారు. జిల్లా నుంచి కొండా సురేఖ, సీతక్కకు బెర్త్ దక్కడంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకే కేబినెట్‌లో చోటు దక్కిందని, మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన దొంతికి మొండి చేయి చూపారన్న విమర్శలు గతంలో వచ్చిపడ్డాయి. ఈక్రమంలోనే రెండో దఫా విస్తరణలోనైనా దొంతికి మంత్రి పదవి ఖాయమని నర్సం పేట నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ధీమాగా ఉన్నారు.

# శభాష్ పోలీస్

- ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన మడికొండ పోలీసులు



అక్షరదర్బార్, మడికొండ: ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడి మడికొండ పోలీసులు శభాష్ అని పించుకున్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తరాలపల్లి గ్రామానికి చెందిన పుల్యాల సందీప్ రెడ్డి ఇంట్లో ఆర్థికపరమైన సమస్యల వలన ఆత్మహత్య చేసుకుంటాను అని ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. దీంతో అతడి సోదరుడు పుల్యాల భూపాల్ రెడ్డి తన తమ్ముడు ఆచూకీ కనుక్కోవాలని 100 డయల్‌కు ఫోన్ చేశాడు. కానిస్టేబుల్ రాజు వెంటనే స్పందించి ఈ విషయాన్ని మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ కు తెలియజేశాడు. ఇన్స్పెక్టర్ వెంటనే స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టీమ్ ఫామ్ చేసి తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కనుక్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించగా అతడు జఫర్‌గఢ్ లో ఉన్న విషయం తెలుసుకుని పోలీస్ సిబ్బందిని అక్కడకు పంపి గుర్తించి క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# కాల్పుల కలకలం

- గుడిమల్కాపూర్ లో కింగ్స్ ప్యాలెస్ లో ఫైరింగ్
- ఆనం మీర్జా ఎక్స్ పోలో ఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు



హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లో కాల్పుల కలకలం చోటు చేసుకుంది. గుడిమల్కాపూర్లోని కింగ్స్ ప్యాలెస్‌లో ఆనం మీర్జా ఎక్స్‌పో నిర్వహిస్తు న్నారు. ఎక్స్పోలో ఇద్దరు దుకాణదారుల మధ్య గొడవ చెలరేగింది. దీంతో ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఓ దుకా ణదారుడు గాల్లోకి కాల్పులు జరిపాడు. అక్కడ ప్రద ర్శనకు వచ్చిన సందర్శకులు ఒక్కసారిగా భయాం దోళనలకు గురయ్యారు. కాల్పులు జరిగిన వెంటనే కొంతమంది అక్కడి నుంచి పరుగులు తీశారు. సమాచారం తెలుసుకుని ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపు లోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కా ల్పులు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



## బాలాజీ విద్యాసంస్థల్లో ఉగాది వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : నర్సంపేట బాలాజీ విద్యా సంస్థలలో శనివారం ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అక్షర ద స్కూల్, బాలాజీ ఇంటిగ్రే టెడ్ టీచింగ్ స్కూల్ , లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్ లో విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలకు హాజరయ్యారు. కార్యక్ర మంలో బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్ర సాద్, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, బాలాజీ ఇంటిగ్రేటెడ్ పీసెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీ రత్నలో..

అక్షర దర్బార్ సంగెం : మండలంలోని శ్రీ రత్న విద్యాలయంలో ఉగాది వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కర స్పాండెంట్ శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ వనజ, మంజుల, స్రవంతి, సునీత, రమ్యశ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# కొత్త ఆశలతో ముందుకు సాగాలి

- ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలి
- మంత్రి కొండా సురేఖ
- జిల్లా ప్రజలకు ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు








అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్ర ప్రజానీకం, ఉమ్మడి వరంగల్ వాసులకు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉగాది పర్వదినం సందర్భంగా విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని సురేఖ పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలన్నారు. ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు.

## ప్రశాంతంగా జీవించాలి: ఎంపీ కావ్య

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కలెక్టర్ ప్రావీణ్య శుభాకాంక్షలు

హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాదితోనే మొదలవుతాయని విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని సంపదలు, సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.



# ఎస్సారెస్పీ నీళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు

## అండగా నిలిచిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

అక్షర దర్బార్,తొర్రూరు : రాయపర్తి మండలంలోని పేర్కవేడు గ్రామంలో సాగునీరు లేక చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఆ గ్రామ రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మొరపెట్టుకున్నారు. తక్షణమే స్పందించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నీళ్లు వచ్చే విధంగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం, సోమారం, జమాస్తాన్ పురం, మడిపల్లి, గుర్తూరు గ్రామాల రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు.

# పద్మశాలి యువజన సంఘ కార్యదర్శిగా దాసరి రవి

అక్షర దర్బార్ పరకాల : శాయంపేట మండలం పద్మశాలి సంఘం యువజన సంఘ కార్యదర్శిగా పెద్దకొడపాక గ్రా మానికి చెందిన దాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తె లంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ శాయంపేట మండల చేనే త సహకార సంఘం ఆవరణలో ఎన్నుకున్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కాళేశ్వరంలో శుక్రవారం బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా కాళేశ్వరంలో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజి ధర్మకర్త కొండ్ర యోగేష్ మేకల సురేష్ ముల్కల రాజిరెడ్డి పాల్గొన్నారు.



# చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

. అక్షర దర్బార్ చిట్యాల: చిట్యాల మండల సీనియర్ పాత్రికేయులు కీర్తిశేషులు మాస్ రాజయ్య, కొత్తూరు రామ్ రెడ్డి, స్మారక అర్థం మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య ఆహ్వానం మేరకు శనివారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు కీర్తిశేషులు మాసు రాజయ్య, కోత్తూరు రాంరెడ్డి స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు  కమిటీ సభ్యులను అభినందించారు. జర్నలిస్టులు కేవలం వార్తలకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ సందర్భంగా చలివేంద్రానికి సహకరించిన ప్రతి దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రతి ఒక్కరు. తమ వంతు సహాయం చేసి సామాజిక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.
అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూపాయలు 11 లక్షల ముఖ్యమంత్రి రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు తదనంతరం ముస్లిం సోదరులు ఏర్పాటు చేసుకున్న ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.  కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు వంశీ కృష్ణ దొడ్డి కిష్టయ్య బుర్ర లక్ష్మణ్ గౌడ్ పులి తిరుపతిరెడ్డి మూలశంకర్ గౌడ్ అల్లు కొండ కుమార్, శ్రీనివాస్ గౌడ్, చింతల రమేష్, రామచంద్ర మూర్తి, రవితేజ, రమేష్, బుర్ర రమేష్ పాల్గొన్నారు.



Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : aksharadarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915